బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌కు ఎక్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసలు

అనిల్ గ్రేట్ జాబ్

బోథ్ ఎమ్మెల్యేకు కేటీఆర్ ప్రశంస

ఆదిలాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో శుక్రవారం పత్తి కొనుగోళ్ల విషయంలో సీసీఐ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టి రైతుల పక్షాన నిలిచిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశంసించారు. ఎమ్మెల్యే రెండు గంటలకు పైగా మార్కెట్ యార్డులో ఉండి రైతుల పక్షాన మాట్లాడి.. తేమ శాతం లెక్కించకుండా పత్తిని క్వింటాలుకు మద్దతు ధర రూ.7521లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యాపారులతో చర్చించి రైతులకు మంచి ధర ఇవ్వాలని కోరారు. మార్కెట్ యార్డులో తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను రైతులు అభినందించారు.

తిట్టినోళ్లను వదిలి.. చెప్పినోళ్లపై కేసులా?

- బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): 'ఓ మహిళా కలెక్టర్ గురించి అసభ్యంగా మాట్లాడిన వ్యక్తిని వదిలేసి, ఆ మాటల వీడియోను పోస్ట్ చేసిన వారిపై కేసు పెడ్తారా?' అని డీజీపీని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి ప్రశ్నించారు. మహిళా కలెక్టర్‌పై మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) అసభ్యకర రీతిలో వ్యాఖ్యానిస్తే ఆ వీడియో మూడేండ్ల కిందటిదని ఎలా ధ్రువీకరించారని శనివారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. నిజానికి మూడేండ్ల క్రితం సంగారెడ్డి జిల్లాకు మహిళా కలెక్టరే లేరని పేర్కొన్నారు. తిట్టినవారిని వదిలి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడిన వీడియోను పోస్ట్ చేసిన జర్నలిస్ట్ శంకర్‌పై కేసు నమోదు చేయటం ఏమిటని నిలదీశారు.



నందినగర్‌లో శనివారం బీఆర్ఎస్‌లో చేరిన కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డి, బీఎస్పీ నాయకురాలు నర్మద, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తదితరులు

సీఎం ఇలాకా నుంచే తిరుగుబాటు

బీఆర్ఎస్‌లో చేరికలే ఇందుకు నిదర్శనం • దండుపాళ్యం ముఠాలా సీఎం సోదరులు

అన్ని వర్గాలపై కాంగ్రెస్ సర్కార్ అమానుషం • తెలంగాణలో మళ్లీ ఉద్యమ దృశ్యాలు: కేటీఆర్

- అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ ప్రజల ప్రత్యర్థి కాంగ్రెస్సే
- ఏనాడైనా ప్రజల పక్షాన నిలబడింది బీఆర్ఎస్సే: కేటీఆర్
- బీఆర్ఎస్‌లో చేరిన కొడంగల్ కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్‌పై తిరుగుబాటు మొదలైందని, ఆ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడమే ఇందుకు నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. శనివారం నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీచేసిన నర్మద బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ కండువాలు కప్పుకొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కొడంగల్‌లో ఫార్మా కంపెనీ వద్దే వద్దన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తుండడంతో స్థానికులు తరిమికొట్టే పరిస్థితి వచ్చిందని ఎద్దేవాచేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమీషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టు చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్‌రెడ్డి తిట్టిపోసిన మేఘా ఇంజినీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనుక ఉన్న మతలబేమిటో అర్థం చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను మట్టికరిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

> ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మాసిటీని వద్దే వద్దన్న రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించిండు..బీపం ఉండంగనే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు మూటలు కట్టుకునే పనిలో మునిగి తేలుతున్నారు. - కేటీఆర్

> కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోపే తెలంగాణలో అన్ని వర్గాలు రగిలిపోతున్నయి. సర్కార్ అనాలోచిత చర్యలతో ప్రజలు తిరగబడుతున్నరు. నాడు స్వరాష్ట్రం కోసం పేగులు తెగేదాకా కొట్లాడినం.. నేడు అవకాశవాదుల నుంచి కాపాడుకుంటం. - కేటీఆర్

> ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా అనేక వర్గాల ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టుడుకుతుంటే మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారు. చీకటిని చూస్తేనే కదా వెలుగు విలువ తెలిసేది. - కేటీఆర్

ఎక్కడ చూసినా ఉద్యమకాలం దృశ్యాలే

తెలంగాణలో ఎక్కడ చూసినా మళ్లీ ఉద్యమ కాలం నాటి దృశ్యాలే కనిపిస్తున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. అప్పుడూ ఇప్పుడూ ప్రజల ప్రత్యర్థి కాంగ్రెస్సేనని ధ్వజమెత్తారు. ఏనాటికైనా ప్రజల పక్షాన నిలబడింది..నిలబడేది బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. రైతు భరోసా, రైతు రుణమాఫీతో రైతులకు ధోకా చేసింది కాంగ్రెస్ పార్టీయేనని విమర్శించారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దుర్మార్గంగా వ్యవహరించిందని, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల జాతర అని డబ్బా కొట్టి హామీలకు పాతరేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ హయాంలో సకల జనులు సంక్షేమంతో ఉంటే నేడు కాంగ్రెస్ పాలనలో సంక్షోభం వైపు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.

కర్షక ద్రోహి కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ కర్షకుల ద్రోహిగా మారిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బోనస్ మాట దేవుడెరుగు తెల్లబంగారం తెల్లబోతున్నదని మండిపడ్డారు. సర్కారు నిర్లక్ష్యం వల్ల పత్తిరైతు దళారుల చేతిలో చిత్తవుతున్నాడని ఆందోళన వ్యక్తంచేశారు. సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సాకులు చూపి కొనుగోళ్లు నిలిపేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆగమైపోతున్న పత్తి రైతును పట్టించుకోవాలన్న సోయి సర్కారుకు లేదని మండిపడ్డారు. క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని రైతు డిక్లరేషన్‌లో చెప్పి ఉలుకూ పలుకూ లేకుండా కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరి తర్వాత రెండో అతిపెద్ద పంట అయిన పత్తి కొనుగోలు విషయంలో మాట నిలబెట్టుకోవాలన్న కనీస సోయిలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికే దొడ్డు వడ్లకు బోనస్ ఎగ్గొట్టి రైతులను దగా చేసిందని, సన్నాలకే ఇస్తామని షరతులు పెట్టి, పత్తి రైతులను కూడా ఆగం చేస్తున్నదని విమర్శించారు. గాంధీ దవాఖానను సర్కారు గాలికి వదిలేసిందని మండిపడ్డారు. 'గాంధీని గాలికొదిలి..గాల్లో చక్కర్లు కొడుతుతున్న కాంగ్రెస్' అంటూ ఎక్స్ వేదికగా ఎద్దేవాచేశారు.

> రేవంత్‌రెడ్డి సర్కార్‌కు విద్యుత్తు చార్జీల పెంపుపై ఉన్న శ్రద్ధ గాంధీలో మంచినీళ్లపై లేకపాయె! మూసీపై ఉన్న మక్కువ వీల్‌చైర్లపై లేకపాయె! ఫోర్ బ్రదర్స్ సిటీపై ఉన్న ఇష్టం విరేచనాల మందులపై లేకపాయె! దీపావళికి బాంబులు వేయడంపై ఉన్న దృష్టి గాంధీలో రోగులపై లేకపాయె! అదానీ అంబుజా సిమెంట్‌పై ఉన్న ఇష్క్ గాంధీలో బెటాడిన్ బిళ్లలపై లేకపాయె! - కేటీఆర్

దండుపాళ్యం ముఠా

తెలంగాణ పాలిట సీఎం సోదరులు దండుపాళ్యం ముఠాలా తయారయ్యారని కేటీఆర్ ఆరోపించారు. న్యాయవాది భూములపైనే కన్నేశారని, న్యాయవాదికే న్యాయం దక్కకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు తన సోదరులకు తెలంగాణ ఆస్తులను దోచి పెడుతూ మరోవైపు అమెరికాలో తమ్ముడి కంపెనీతో రూ. 1000 కోట్ల ఒప్పందంతో ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలం పనిచేసిన కుటుంబానికి సీఎం సోదరులు ఇచ్చిన బహుమానం ఇదా? అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

> తెలంగాణ పాలిట సీఎం సోదరులు దండుపాళ్యం ముఠాలా తయారైండ్రు. న్యాయవాది భూములకే ఎసరు పెట్టిండ్రు. న్యాయం చేయాల్సిన పోలీసులే సీఎం సోదరులతో సెటిల్ చేసుకొమ్మంటరా? రాష్ట్రంలో ఉన్నది పోలీసులా? రేవంత్ ప్రైవేట్ సైన్యమా? న్యాయవాదికే న్యాయం దక్కకపోతే సామాన్యుల పరిస్థితేంది? - కేటీఆర్

రుణమాఫీ ఎగ్గొట్టేందుకు కొర్రీలు

- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ధ్వజం

మోర్తాడ్/ముప్కాల్, అక్టోబర్ 26: 'కేసీఆర్ ముందే చెప్పిండ్రు. పొరపాటున వేరే ప్రభుత్వమొస్తే రైతుబంధుకు రాంరాం చెప్తరు అని. ఆయన అన్నట్టే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధుకు రాంరాం చెప్పింది' అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రేవంత్ సర్కారు లేనిపోని కొర్రీలు పెట్టి రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు. బాల్కొండ నియోజకవర్గంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం వేముల మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. డిసెంబర్ 9న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి 30శాతం మందికి మాత్రమే చేశారని విమర్శించారు. రేషన్‌కార్డు లేదని, భూమి వివరాలు సరిగా లేవని, బ్యాంకులో రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్నదని, మిగిలిన డబ్బులు చెల్లించాలని ఇలా ఎన్నో కొర్రీలు పెట్టి రుణమాఫీని ఆపడం రైతులను మోసం చేసినట్టేనని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడేమో సన్నవడ్లకే ఇస్తం, దొడ్డు వడ్లకు ఇవ్వమని మొండికేస్తున్నారని మండిపడ్డారు. వడ్ల కోతలు మొదలై రైతులు అమ్ముకునేందుకు సిద్ధంగా ఉంటే ఇంకా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లేదని ధ్వజమెత్తారు. సంతోష్‌కుమార్ రాజ్యసభ సభ్యుడి ఉన్నప్పుడు కమ్మర్‌పల్లి సొసైటీ గోడౌన్‌కు రూ.10లక్షలు, కొనాసముందర్ సొసైటీ గోడౌన్‌కు రూ.10 లక్షలు మంజూరు చేశారని వేముల తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేప పిల్లల పంపిణీని సగానికి తగ్గించిందని ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. గంగపుత్రుల పొట్ట కొట్టొద్దని సూచించారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే వేముల

'అమృత' విద్యార్థులకు న్యాయం చేయండి

- కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: గెల్లు
- డీఎంఈ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్‌వీ ధర్నా

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): అమృత కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం బీఆర్ఎస్వీ నేతలు, విద్యార్థులు హైదరాబాద్ కోఠిలోని డీఎంఈ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ.. అమృత కాలేజీకి అనుమతులు లేకున్నా పారా మెడికల్ డిప్లొమా, బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్లు తీసుకున్నారని మండిపడ్డారు. విద్యార్థులు అకాడమిక్ ఇయర్ నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పారా మెడికల్ బోర్డు కార్యదర్శి ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు తుంగ బాలు, నాయకులు ఖుర్రమ్ అలీ, వికాస్, యశ్వంత్, ప్రవీణ్, సాయితేజ, సాయిపటేల్, వంశీ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,నాయకులు

శ్రీకాంత్‌గౌడ్‌ను మహబూబ్‌నగర్ జిల్లా జైలుకు తరలిస్తున్న పోలీసులు

అచ్చంపేట కోర్టుకు శ్రీకాంత్‌గౌడ్

- రిమాండ్ ఖైదీగా పాలమూరు జిల్లా జైలుకు
- జైలు వద్దకు తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- చట్ట ప్రకారమే చర్యలు : డీఎస్పీ

మహబూబ్‌నగర్/అచ్చంపేట టౌన్, అక్టోబర్ 26: మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సోదరుడు శ్రీకాంత్‌గౌడ్‌ను పోలీసులు శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని జూనియర్ సివిల్ జడ్జి కం జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరుపరిచారు. ఉదయం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలో వైద్య పరీక్షల అనంతరం ఆయనను అచ్చంపేట కోర్టుకు తరలించారు. ఆయనకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పింది. పోలీసులు ఆయనను సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో పాలమూరులోని జిల్లా జైలుకు తరలించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు కేసు వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో సర్వేనంబర్ 523లో ప్రభుత్వ భూమిని దొంగ పట్టాలు తయారు చేసి విక్రయించారని తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కేసులో ఏ-4 నిందితుడిగా ఉన్న శ్రీకాంత్‌గౌడ్ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారని తెలిపారు. రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులో ఇరికించారని మీడియా ప్రతినిధులు డీఎస్పీని ప్రశ్నించగా.. తమ మీద ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని, చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని స్పష్టంచేశారు. కాగా.. శ్రీకాంత్‌గౌడ్ మహబూబ్‌నగర్‌లోని రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఉన్నారని తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు.. పెద్ద ఎత్తున రూరల్ స్టేషన్‌కు, జిల్లా జైలు వద్దకు చేరుకున్నాయి.

బాంబులు పేలేది కాంగ్రెస్‌లోనే

- ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోనుంది
- రేవంత్‌కు సోనియా, రాహుల్ అపాయింట్‌మెంట్ ఇస్తలేరు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పాలకుర్తి చౌరస్తాలో గిరిజనుల మహాధర్నా
- పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు సత్యవతి, సిరికొండ, తాటికొండ



జనగామ జిల్లా పాలకుర్తి చౌరస్తాలో గిరిజనులు చేపట్టిన మహాధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

జనగామ, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): 'దీపావళికి ముందు రాష్ట్రంలో బాంబులు పేలుతాయ్' అంటూ చేసిన వ్యాఖ్యలు నిజమేనని.. ఆ బాంబులు పేలేది కాంగ్రెస్ పార్టీలోనే.. ఆరు నెలల్లో తెలంగాణ ప్రభుత్వం పడిపోనుంది' అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న లకావత్ శ్రీనునాయక్ కుటుంబానికి మద్దతుగా శనివారం జనగామ జిల్లా పాలకుర్తి చౌరస్తాలో గిరిజనులు చేపట్టిన మహాధర్నాలో ఎర్రబెల్లి, మాజీ మంత్రి సత్యవతి, శాసనమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. సీనియర్లతో కాంగ్రెస్ ప్రభుత్వానికి గండం పొంచి ఉన్నదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు పదవీ గండం తప్పదని జోస్యం చెప్పారు. 30 ఏళ్ల నుంచి పార్టీలో పనిచేస్తున్న సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి, జగ్గారెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాయిని రాజేందర్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న వంటి వారు ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. సాక్షాత్తు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి ధర్నా చేయడం సిగ్గుచేటని అన్నారు. సీఎం రేవంత్‌కు ఇప్పటికే ఏడుసార్లు ఢిల్లీలో సోనియా, రాహుల్ అపాయింట్‌మెంట్ కూడా దొరకడం లేదని పేర్కొన్నారు. రేవంత్.. రాహుల్ డైరెక్షన్‌లో పనిచేయడం లేదని సొంత పార్టీ నేతలే విమర్శిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. రేవంత్, పొంగులేటి.. ముందు మీ కుర్చీలు కాపాడుకోవాలని ఎర్రబెల్లి సూచించారు. లకావత్ శ్రీను నాయక్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆయన పేర్కొన్నారు. శ్రీను మరణానికి కారణమైన సీఐ, ఎస్సై, కాంగ్రెస్ నాయకులపై వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి, రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడుతుందని హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును పాలకుర్తి ఆందోళనకు తీసుకువస్తానని స్పష్టంచేశారు.

ఆ బాంబులు మీ మీదనే పడతాయి..

'బాంబుల సంస్కృతి కాంగ్రెస్ నాయకులకే అలవాటు. ఆ బాంబులు మీ మీదనే పడి మీరే చస్తారు.. అధికారం కోసం మీలో మీరే కొట్టుకొని చస్తారు' అని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని సాక్షాత్తు కాంగ్రెస్ నాయకులే విమర్శించడం సిగ్గుచేటన్నారు. మండలిలో ప్రతిపక్షనేత మధుసూధనచారి మాట్లాడుతూ.. శ్రీనునాయక్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మొన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న పాలకుర్తిలో ప్రజలు ఆత్మహత్యలు చేసుకునే రోజులు వచ్చాయని ఆందోళన వ్యక్తంచేశారు. 10 నెలల ముందు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారినట్టు ఆరోపించారు. అభివృద్ధికి అర్థం తెలియని కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెడితే ఊరుకునేది హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ లకావత్ శ్రీను నాయక్‌ది కచ్చితంగా ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు.

వచ్చే ఏడాది 9 ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ

- ఎమ్మెల్యేల కోటాలో ఐదు, టీచర్ల కోటాలో 2
- పట్టభద్రులు, స్థానిక సంస్థల కోటాలో 2
- మూడింటికి ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): వచ్చే యేడాది మార్చి, ఆగస్టు నెలల్లో శాసనమండలిలో తొమ్మిది స్థానాలు ఖాళీ కానున్నాయి. వీటిలో ఐదు ఎమ్మెల్యే కోటా సీట్లుగా కాగా ఒకటి పట్టభద్రుల స్థానం, రెండు ఉపాధ్యాయ స్థానాలు ఉన్నాయి. కాగా పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు మొదలైంది. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల స్థానం నుంచి ప్రస్తుతం జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. రెండు ఉపాధ్యాయ స్థానాల్లో నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ నుంచి రఘోత్తంరెడ్డి, నల్లగొండ, వరంగల్, ఖమ్మం స్థానంనుంచి అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరి పదవీకాలం వచ్చే మార్చి 29తో ముగియనుంది. ఈ మూడు స్థానాలతోపాటు ఎమ్మెల్యేల కోటా నుంచి 5 స్థానాలు, హైదరాబాద్ స్థానిక సంస్థల స్థానం నుంచి మరో స్థానానికి వచ్చే ఏడాది ఎన్నికలు జరుగనున్నాయి.

ఓటర్ల జాబితాపై కసరత్తు

ఉపాధ్యాయ స్థానాలకు ఓటర్ల జాబితాను రూపొందించే పని ప్రారంభమైంది. నవంబర్ ఒకటో తేదీని కటాఫ్ (క్వాలిఫైయింగ్) డేట్‌గా పెట్టుకుని ఓటర్ల జాబితాను రూపొందించే పనిలో ఎన్నికల సంఘం నిమగ్నమైంది.

ఎమ్మెల్యే కోటాలో

రాష్ట్ర శాసనమండలిలో మొత్తం 40 సీట్లు ఉండగా ఇందులో ఎమ్మెల్యే కోటా, స్థానిక సంస్థల కోటా నుంచి 14 మంది చొప్పున, పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాల నుంచి మూడు చొప్పున ఉన్నాయి. ఆరుగురు సభ్యులను గవర్నర్ నామినేట్ చేస్తారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల్లో ఐదుగురి పదవీ కాలం కూడా వచ్చే మార్చి 29తో ముగియనున్నది. వీరిలో యెగ్గె మల్లేశం, మీర్జా రియాజ్ ఉల్ హసన్, సత్యవతి రాతోడ్, శేరి సుభాష్‌రెడ్డి, మహమూద్ అలీ ఉన్నారు. అలాగే హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా ఉన్న ఎంఎస్ ప్రభాకర్‌రావు పదవీ కాలం ఆగస్టు 6వ తేదీతో ముగియనున్నది.

- పేద విద్యార్థినికి అండగా లక్ష్మారెడ్డి

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉదారతను చాటుకున్నారు. కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సంపాదించిన పేదింటి విద్యార్థినికి ఆర్థికంగా అండగా నిలిచారు. డాక్టర్ చదవనున్న తిర్మలగిరికి చెందిన దివ్యను శనివారం బాలానగర్‌లో ఆయన అభినందించారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డితో కలిసి విద్యార్థినికి శాలువా కప్పి సన్మానించారు. మెడికల్ విద్యాభ్యాసానికి రూ.50 వేలు ఆమె తండ్రి అంజయ్యకు అందించారు. - బాలానగర్

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి:32 Yrs, 5'9", M.Tech., (IIT), MS & Ph.D, USA, SWE, USA, 180K P/A, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి:31 Yrs, 5'11", B.Tech, Sr. Software, Hyd, 2 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★కాపు:29 Yrs, 6 Ft, B.Tech, MS, Software, USA, 160K P/A, H1B గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★మున్నూరుకాపు:29 Yrs, 5'8", M.Tech, (IIT), Software, Hyd, 20 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★పద్మశాలి:32 Yrs, 5'8", B.Tech, Sr. Design Engg. Hyd, 14 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★ ముదిరాజ్:30 Yrs, 5'11", B.Tech Associate Manager, 2 Lakhs P/